
|  |  |  |  |  |
| --- | --- | --- | --- | --- |
| శ్రీ షిర్డీ సాయిబాబా | శ్రీ భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దత్తాస్వామి |

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్          ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


| సంపుటి : 06 | **నేపథ్యం** | ఆశ్వయుజ పౌర్ణమి |
| --- | --- | --- |
| సంచిక : 04 | **గురువు పట్ల గుర్తింపు** | అక్టోబర్ 20, 2021 |


| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ మనకు విశ్వాసం బలపడుటకు, వారి దివ్య స్థితి ఎరుకలో ఉండుటకు సద్గురువు ప్రసాదించే దివ్య అనుభవాలను తరచి చూసుకుంటూ, హృదయగతం చేసుకొని, గుర్తులో ఉంచుకోవాలి అని హెచ్చరిస్తున్నారు : http://saimastersevatrust.org/Speeches/Faith.mp3 |
| --- | --- |


ఇందుగలడందు లేడని సందేహము వలదు - చక్రి సర్వోపగతుండు !
ఎందెందు వెదకి చూచిన అందందే గలడు - దానవాగ్రణి వింటే !!



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి




సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్ సమాధి వద్ద పిల్లలు, పెద్దలు కలిసి సామూహిక పూజ చేసిన అనంతరం


**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ underlined టైటిల్స్ లను క్లిక్ చేయండి.**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | శ్రీ సార్ ధర్మాచరణ: ఆచరణాత్మక బోధ | 7 |
| 3 | భక్తుల అనుభవాలు | 14 |
| 4 | సార్ తో (సాయి డైరీ) విషయాలు | 19 |
| 5 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్ లు | 21 |
| 6 | నిత్య సత్యులు శ్రీ సార్ తో అనుభవము | 29 |
| 7 | మహాత్ముల వాక్యాలు | 32 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాష్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

# సంపాదకీయం

## గురువు పట్ల గుర్తింపు

ఓం శ్రీ సాయిరాం

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాధ్ మహారాజ్ కీ జై!

భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి కీ జై ! హరి ఓం గురుదేవ దత్త !

### నిత్య జీవనములో సద్గురుని పాత్ర :

అజ్ఞానంలో మ్రగ్గుతూ, కష్టాలలో లేదా, కోరికలతో ఉన్న మనను అక్కున చేర్చుకుని, సమర్ధుడైన సద్గురువు వారి అపార కరుణతో, వారి దివ్యత్వాన్ని, దు:ఖనివృత్తి మార్గాన్ని ఎరుక పరచుట ఆరంభమయ్యాక మనం చేయవలసినది ఏమిటి ?


"అట్టి సద్గురుని అపార కరుణను, మన మీద వారికుండే ప్రేమను గుర్తిస్తూ, వారు అందించే ఆచరణ, భోధలకు అనుగుణమైన రీతి జివించ యత్నిస్తూ, వారికి కృతజ్ఞులమై ఉండడమే" అని శ్రీ మాస్టారు, శ్రీ సార్ల జీవిత జీవన విధానాలు, బోధలు తెలుపుతాయి.

అయితే అట్టి సద్గురువు మనకు నిరంతరం మేలు చేస్తున్నా, ఎన్నో కష్టాలనుండి-మన ప్రార్ధన లేకుండానే గట్టెక్కిస్తున్నా, సామ- దాన- భేద- దండోపాయాలతో మనలను సంస్కరిస్తూ ధర్మము, తృప్తి-శాంతి కలిగే ఆనంద మార్గాలలో నడిపించే అనుభవాలను ఇస్తున్నా, వారి దివ్యత్వాన్ని, కర్తృత్వాన్ని, సామర్ధ్యాన్ని, సాంగత్యాన్ని, ప్రేమను మన నుండి మరుగుపరిచేది ఏమిటి ?


మనం సద్గురు సన్నిధిని తరచూ, నిరంతరమూ ఎందుకు గుర్తించి పరవశించ లేకపోతాము? వారు ప్రసాదించిన, ప్రసాదించే దివ్యఅనుభవాలను సైతం, కనీసం మనకు ప్రీతికరమైన దైనందిన లౌకిక


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

కార్యముల అంతపాటికూడా గుర్తించి పరవశించ లేకపోవటానికి కారణం ఏమిటి?

శ్రీ మాష్టారు, శ్రీ సుబ్బరామయ్య సార్ వంటి మహాత్ములు నిరంతరం సాయినాథుడు, స్వామివారు నడిపించే తీరును చూచి ఎంతగానో పరవశిస్తూ ఉండిపోగలగడానికి, అద్భుతమైన వారి కృప, సామర్థ్యాలను గుర్తించడానికి, నిత్యజీవన సంఘటనలమాటున సద్గురు కర్తృత్వాన్ని, వారి వల్లనే జరగటం గుర్తించి, ఈ సంఘటనలలో మెదిలే వ్యక్తులు-పరిస్థితుల కు ఆపాదించక "అల్లా మాలిక్" గా ఉండే విశ్వప్రాణ విలాసాన్ని గుర్తించుటకు వారు చేసినది, చేయమని మనకు సూచించినవి ఏమిటి?

## సద్గురుని పరిచయం - ఆశ్రయం:

శ్రీ మాస్టారు సాయిలీలామృతంలో "కష్టాలు-కోరికలతో సద్గురుని ఆశ్రయించిన భక్తుడు, వారి చరిత్ర పారాయణ, లీలలు-బోధలు చదువుతూ వారి సాంగత్యాన్ని అనుభవిస్తూ ఉండడం, ఆ అభ్యాసం వల్ల సద్గురువు తనకు మంచిది కానిది ఏది జరుగనివ్వరు అన్న విశ్వాసం, ఆ పై వారి చరిత్ర పారాయణ-మననం వల్ల తృప్తిగా ఉంటుంది" అనే మార్పు వస్తుంది అని చెబుతారు. సద్గురువును ఆశ్రయించడం అంటే వారి చరిత్ర పారాయణ, లీలలు-బోధల మననము, మనకు సద్గురువు ప్రసాదించిన అనుభవాలను మరల- మరల తరచి చూసుకుని నెమరు వేసుకుని వారి దివ్యత్వాన్ని, మనపై వారికి గల ప్రేమను గుర్తించి పరవశించడం ప్రధానాంశాలుగా తోస్తాయి.

## సద్గురునిపై విశ్వాసం - సద్గురు సాంగత్యానికి ఆరాటం :

ఇట్టి మార్పు, పరిణితి, సద్గురు మానసిక సాంగత్యము "సద్గురువు మనకు మంచిది కానిదేది జరుగనివ్వరు" అన్న దృఢమైన విశ్వాసం, అట్టి సద్గురు కృప పొందడానికి "వారి స్మరణ మాత్రమే ఆలంబన, మార్గము" అన్న అవగాహన, కష్టాలు కల్గినా శ్రీ మాస్టారు వివరించిన "నమే భక్త ప్రణశ్యతి - నా భక్తుడు నశించడు, బాధ పడడు" అన్న మానసిక స్థితికి చేరుస్తుంది. "వాళ్లు ఉండేదాన్ని బట్టి కదయ్యా - మనం ఉండేది", "నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే ....?" అన్న రీతి, ఇట్టి భావన, అవగాహన వల్ల (అట్టి భక్తులకు)

మరింతగా సద్గురు కృపను గుర్తించగల, అనుభవించగలం మార్గం సుగమమవుతుంది అని, శ్రీ మాష్టారితో, మహాత్ములతో సన్నిహితంగా జీవించిన ఎందరి జీవితానుభవాలో తెలుపుతాయి.

## సద్గురునితో అనుభందం :

మన దైనందిక బాధ్యతల వద్దనుంచి, మన వారి బాగోగులు అన్ని అవలీలగా చూడగల, సమకూర్చగల సద్గురు సామర్థ్యం అనుభవం అవటం మొదలవుతుంది. సద్గురు కృపకు పరవశించడం, వారిపై పూర్ణ విశ్వాసం, “జరిగే సర్వ అనుభవాలు సద్గురు ప్రసాదాలు- మన మంచికే” అన్న ఎరుక కలుగుతుంది. పై అవగాహన వల్ల అనవసరపు కాలయాపన, వ్యర్థమైన వ్యవహారాలు (ఇష్టా-అయిష్టాలను నేరవేర్చు కోటానికీ, పరిస్థుతుల, వ్యక్తుల, సంఘటనల గూర్చి చింత) మొదలగు వాటికి సమయము వృధాచేయక, సద్గురు సేవకు సమయం కేటాయించగలుగుతాము. మరింత కృతజ్ఞతతో సర్వానికి మూలము-ఆధారము అయిన, సర్వ సమర్థుడైన సద్గురు సేవలో హృదయపూర్వకంగా తను, మన, ధనాలను వినియోగించ గలుగుతాము.

## సద్గురుని కర్తృత్వం (ఎరుక) - తరింపుకు మార్గం :

అట్టి పుణ్య కార్యముల వల్ల, సద్గురువు మనకు నిరంతరం చేస్తున్న సహాయం-మేలు మరింతస్పష్టంగా మనకు అవగతం అవుతుంది అని శ్రీ సార్ అనుభవాలు తెలుపుతాయి. శ్రీ సార్ పెరటిలో స్వామి వారు కమలాఫలాల చెట్టుకి నారదబ్బకాయలు సృష్టించిన అనుభవం వివరిస్తూ “స్వామి కమలా చెట్టుకి నార దబ్బ కాయలు కాసేటట్లు చేయించినా, నేను మొదట గుర్తించలేదు. స్పష్టంగా స్వామి వారే ఆ విధంగా చేశారని గుర్తింపు ఇప్పుడైనా ఎందుకు కలిగింది? అంటే వారే ఎరుక కలిగించారు. “చూచి నేర్చుకో” అనే పుస్తకంలో వ్రాస్తూ, వ్రాస్తూ ఉన్నా ఆ సమయంలో; మనసుని స్వామిపై నిలుపుట వల్ల పుణ్యం జమ అయ్యి, స్వామి చేసే దివ్య లీల గుర్తింపు కలిగింది” అంటారు.

అంటే స్వామిసేవలో మన తుప్పు-పాపం వదలకొట్టబడుతూ, పుణ్యం పెరిగితేనే కానీ, స్వామి కరుణతో మనకు అనుగ్రహించే దివ్యానుభవాల పట్ల

సైతం గుర్తింపు కలుగదన్నమాట. అట్టి గుర్తింపు కలగకుంటే మనకు కృతజ్ఞత కలిగేది ఎలా? మన మనస్సు వారిపై నిలిచేది ఎట్లా? అది లేకుంటే వారి సూచనలు, భోధలననుసరించి మనం తరించే మార్గమేది?

ఇలా స్వామి మనకు చేసే మేలును గుర్తించుటకు, శ్రీ సార్-మాస్టార్లు అందించిన ముఖ్య సాధనలు “Live at the Present Moment”, “నిరంతరం సాయి మన వైపు చూస్తుంటే, మనం గుర్తించక ఎటో చూడడం అపచారం కదా !” , “మరుపే-మరణము”, “కర్మ సుకౌశలము - భావశుద్ధి”. ఈ బోధలు అన్నీ శ్రీ మాస్టర్ సద్గురుని కర్తృత్వము గుర్తించేందుకు, మన జీవిత సంఘటనలకు సాక్షిగా ఉంటూనే, వాటిని శాసించి నడిపించే దైవాన్ని గుర్తించేందుకు, వారి కృపకు పరవశించేందుకు అందించిన మార్గమని “శ్రీ మాస్టారి భోధామృతం” లో వివరించారు.


**సద్గురుని, వారి కర్తృత్వాన్ని దర్శిస్తూ పరవశించుట :**


ఈ రీతి జీవించి, ఆచరించి-బోధించిన శ్రీ మాస్టారు, శ్రీ సార్ లను “హోత్ దరున్ చలాల్” చేస్తే మనలో సత్వగుణం వృద్ధి చెంది, నిరంతరం సద్గురువు మనపై నిర్హేతుకంగా వర్షించే కృప గుర్తించగలిగి, నిత్య జీవన సంఘటనల మధ్య దాగి ఉన్న సద్గురుని, వారి కర్తృత్వాన్ని మాత్రమే చూస్తూ పరవశించి, వారిలో లీనమవుతామని శ్రీ మాస్టారు, శ్రీ సార్ల అనుభవము తెలుపుచున్నది. కష్టాలు కోరికలలో కొట్టుమిట్టాడే మనము, “నమేభక్త-ప్రణశ్యతి గాను”, “భావశుద్ధి తో- కర్మసుకౌశాలం” తో వ్యవహరిస్తూ, “అల్లా మాలిక్” అన్న ఎరుకతో పరవసించ గల, సామర్థ్యాన్ని, అనుభవాన్ని ప్రసాదించమని ఆ సద్గురు మూర్తులను ప్రార్థిద్దాం. - సాయి.

## శ్రీ సార్ : ఆచరణాత్మక బోధ

సార్ కి జరిగిన ప్రతి విషయంలోనూ శ్రీ స్వామి ఎలా రక్షించారు, చేశారు అనేది విశ్లేషించి నిర్ధారించేవారు. వాటిలో మచ్చితునకగా ఒక మూడు సన్నివేశాలు “గురు స్తుతి” అనే గ్రంధము నుండి సార్ మాటలలోనే తెలుసుకుందాము!








## 10 సంవత్సరాల వయసులో శేషయ్య నెల్లూరులో తప్పించుకోడం


మా కుమారుడు శేషసాయి పది సంవత్సరముల వయస్సులో మాకు చెప్పకుండా ఒక పిల్లవానితో నెల్లూరుకు వెళ్ళాడు. ఆ పిల్లవాడు వీనిని మంచి ట్రాఫిక్ సెంటరులో వదలి అదే మీ బందువుల ఇల్లు అని చెప్పి వచ్చేశాడు. అక్కడ మా బందువులెవ్వరూ లేరు. ఆ చోటుకు రెండు కిలోమీటర్ల దూరములో మా బందువులున్నారు. వీడికి వాళ్ళ పూర్తి అడ్రస్సు తెలియదు. ఇంటిపేరు కూడా తెలియదు. రాజా అంటాము. గుడ్డలంగడి రాజా అంటే అందరూ నవ్వుతున్నారు. వీడు రైలు గేటు దాటి బాలాజీ నగరం అంతా అడుగుతూ తిరుగుతున్నాడు. కాళ్ళకు చెప్పులు లేవు. చేతిలో డబ్బులు లేవు, మంచినీళ్ళు దాహమయితే గూడ అడిగేందుకు తెలియదు. సాయంకాలం మూడు గంటల ప్రాంతంలో రోడ్డున పోతున్నాడు. **రోజా పృహరీ గోడ ఇవతల నుండి పుట్టిస్తరాకులు గోడవతల పారేసే ఆమె ఏదో ఆలోచనలో పడి గేటుగుండా బయటకు పోయి విస్తరాకు పడేసి ఇలా చూస్తే వీడు పోతున్నాడు. వీడి విషయమంతా ఆమెకు తెలుసు.** ఏమి శేషయ్య ఇక్కడికెందుకొచ్చావురా అని పలకరించింది. అమ్మా మీరిక్కడున్నారా. మీ ఇంటికొరకు వెతికి వెతికి చచ్చాననుకో అంటూ వాళ్ళింట్లోకి వెళ్ళాడు. ఆమె వీడికి స్నానం చేయించి అన్నం పెట్టి పండేసింది. బాగా అలసిపోయాడు గనుక అన్నం తింటూనే గాఢంగా నిద్రపోయాడు. ఈమె అంగటికి ఫోను చేసి తమ్ముడు రాజాను రమ్మంటే అతను రాకుండా గుమస్తాను పంపి సాయంకాలం సినిమా చూపించాడు. తెల్లవారి కొంచెం సేపు మాట్లాడి అంగటికి పోయాడు. వీణ్ణి తీసుకు వచ్చి పత్తే ఖాన్ పేటలో మా మేనమామ గారింట్లో వదిలారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**వీడికి ప్రారబ్ధముండి తిరిగినా స్వామి కృపలేకుంటే వాళ్ళ యింటిముందే పోవాలా? అప్పుడే ఆమె విస్తర పారెయ్యను రావాలా. గోడ ఇవతల నుండి విస్తర పారేసినా వీడు కనిపించడు. ఆమెను ఆలోచనలో పడేసి గోడవతలకు తీసుకు వచ్చారు. ఇద్దరికీ మధ్యదూరం ఎక్కువైనా ఒకరినొకరు చూచుకోరు గనుక కలుసుకునే ప్రశక్తే లేదు. శ్రీ స్వామి వారు భక్త రక్షణ చేయడం ఎంతో చిత్రంగా ఉంటుంది. "వాళ్ళుండేదాన్ని బట్టయ్యా మనముండేది" అన్న శ్రీ స్వామి వారి మాటలు అక్షరాలా నిజమని నిరూపిస్తున్నారు.**


గొలగమూడిలో నాభార్య చాలా బాధ పడుతున్నది. వాడి చేతిలో డబ్బులు లేవు కాళ్ళకు చెప్పులు లేవు, బస్సుగానీ, బోర్డుకానీ చదువలేడు. నన్ను నెల్లూరులో వెతకమంటుంది. నేను కలిచేడు వదలి గొలగమూడి వచ్చింది పిల్లవాణ్ణి వెతుక్కునేందుకేనా. వెతకడం బిడ్డను ఇంటికి తీసుకురావడం అనేది శ్రీ స్వామి వారి పని. నేను మూడు రోజులు వెతకను అని బడికి వెళ్ళాను. ఆ రోజు కూడా పిల్లవాడు రాలేదు. తెల్లవారి బడికి పోతుంటే సైకిల్కు అడ్డుపడి ఏడుస్తుంది. సాయం కాలానికి రాకుంటే రేపు నేను వెతుకుతాను అని చెప్పి వెళ్ళిపోయాను. ఈమె అన్నం తినడంలేదు. బిడ్డ జాడ తెలియక అన్నం తినాలనే మాటే మరచిపోయి ఒకటే ఏడుపు. నేను లేనప్పుడు పటాల ముందు కూర్చొని బోరున ఏడుస్తూ "ఏమి స్వామి నేను సమర్పించే నైవేద్యాలన్నీ ఏమైనట్లు, నేను చేసే పారాయణలన్నీ ఏమైనట్లు, నా బిడ్డనిలా బాధ పెట్టడం మీకు మంచిదేనా అని పెద్దగా ఏడ్చుకుంది. వెంటనే ఆమెకు మైకం వచ్చి మనలోకం లేకుండా పోయింది. ఆ మైకంలో ఆమెకొక దృశ్యం కనిపించింది. అగ్ని గుండంలో అఖండదీపం వెలుగుతోంది. మొదలు పెద్దగా ఏడుస్తుంది. నేను రాగానే సైకిల్ మీదపడి

ఏడుస్తుంది. ఏమి జరిగిందో చెప్పమని స్థిమితంగా అడిగాను. తనకు మైకంలో కనబడ్డ దృశ్యము అంతకుముందు తానన్న మాటలు చెప్పింది. నా నైవేద్యాలన్నీ ఏమైనాయి, నా పారాయణలన్నీ ఏమైనాయి అన్నావు. అందుకు శ్రీ స్వామి వారు “నీ నైవేద్యాలు అగ్ని రూపంలో తింటున్నాను. పారాయణలు వెలుగు రూపంలో వెంటనున్నానని చెపుతున్నాడు” అని చెప్పితే వినదు. చనిపోయిన వారికి దీపం పెడుతాము, తల దగ్గర గనుక దీపం కనిపిస్తే పిల్లవాని ప్రాణానికేమో ముప్పు అని ఈమె ఏడ్పు. మేము చెప్పుకుంటూ ఉన్నాము. పిల్లవాడు బస్సు దిగి వస్తున్నాడు.


పిల్లవాడు బాలాజీ నగర్ నుండి పత్తేఖాన్ పేట వచ్చాడు. మా మామ కుమారుడు వీణ్ణి హోటల్కు తీసుకు వెళ్ళి ఏదో తినిపించాడు. సాయంకాలం సినిమాకు పోతాము ఉండమంటే వీడు రాజరాజేశ్వరి గుడి దగ్గర మా అక్క ఉంది అక్కడికి పోవాలన్నాడు.. అప్పుడు నా కుమార్తె బ్యాంకు పరీక్షల కోచింగ్ కొరకు రాజేశ్వరీ గుడి వెనుక నా మిత్రుడు రాధాకృష్ణమూర్తి గారింట్లో ఉంది. మా మామ కుమారుడు వీణ్ణి సైకిల్ మీద తీసుకవచ్చి రాజేశ్వరీ గుడి ముందు వదలి వెళ్ళిపోయాడు. రాధాకృష్ణయ్య గారిని మేము ఫోటోలాయన అంటాము. వారికి ఫోటో స్టూడియో ఉంది గనుక, వీడా ప్రాంతమంతా ఫోటోలాయన ఇల్లు ఎక్కడని అడుగుతుంటే అందరూ నవ్వుతున్నారు. ఇక్కడ స్టూడియో లేదు. ఒక కిలోమీటర్ దూరంలో రెమ్మీ స్టూడియో ఉందని చెపుతున్నారు. వాళ్ళెంత నవ్వినా అందరినీ అడుగుతూనే ఉన్నాడు. ఈ రాధాకృష్ణయ్య గారికి పాలు పోసే గొలగమూడి నివాసి సీతారామయ్య వీణ్ణి చూసి ఏం శేషయ్య ఇక్కడికెందుకొచ్చావంటే ఇక్కడ ఫోటోలాయన ఇంట్లో మా అక్క ఉంది. ఆమె దగ్గరకు పోవాలి. ఫోటోలాయన ఇల్లెక్కడ అన్నాడు. ఆయనకూ మొదట అర్ధం కాలేదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


వెంకయ్య స్వామి మందిరంలో ఫోటోలమ్మే ఆయన అన్నప్పుడు ఆయనకు అర్థమై రాధాకృష్ణయ్యగారింట్లో వదిలి పెట్టాడు. వీడు వెళ్ళే సమయానికి సుమతి కోచింగ్కు పోతూ నేను ఒక గంటలో వస్తాను. నీవు ఇక్కడే ఉండు అని వెళ్ళిపోయింది. అక్కడ ఆమె ఏదో పెడితే తింటున్నాడు. ఆమె తమ్ముడు వీణ్ణి సైగ చేసి బయటకు పిలచి సైకిల్ మీద తీసుకుపోయాడు. అది ఆమెకు తెలియక పక్క ఇండ్ల T.V.లన్నీ చూచింది. ఆఫీసుకు ఫోను చేసి రాధాకృష్ణయ్య గారిని పిలిచి చెప్పి వెతకమంది. మరలా ఆఫీసులో చెప్పి వచ్చి వెతుకుతానని చెప్పాడు. ఈమె అన్నం తినకుండా కాలు కాలిన పిల్లివలె తిరుగుతుంది. అప్పుడు ఒక పిల్లవాడు చల్లని వార్త చెప్పాడు. "మీ తమ్ముడు ఎవరినో సైకిల్ మీద ఎక్కించుకొని మూలాపేట ధర్మరాజుల దేవాలయం దగ్గరకు పోతుంటే చూచాను. వెనకనున్న పిల్లవాడు కొత్తవాడు" అప్పటికి ఈమె కాస్త చల్లబడింది. ఈలోగా నా కుమార్తె వచ్చింది. వీణ్ణి అన్నం తినమని 5 గంటల ప్రాంతంలో గొలగమూడి బస్సు ఎక్కించి పంపింది మా కుమార్తె. **బాలాజీనగర్లో ఏ విధంగా ఆమెకు శేషయ్య కనిపించాడో అదే విధంగా రాజేశ్వరి గుడి దగ్గర సీతారామయ్య కంట్లో పడ్డాడు. మనం దోవన పోతుంటే ఎందరో తెలిసిన వాళ్ళు కనపడ్తా మనం అందరినీ పలకరించము గదా! శేషయ్యను సీతారామయ్య చూడగానే వీడు అమాయకుడు. ఎప్పుడూ నెల్లూరు రాడు. ఒక్కడినే ఆపలు పంపరు, ఈ పిల్లవాడు ఇక్కడెందుకున్నాడు. అని అన్నీ ఒక్కక్షణంలో మనసులో మెదిలి వెంటనే పలకరించాడు. పలకరించడమే కాక ఫోటోలాయన ఎవరు? ఏమి చేస్తాడు? అక్కడ మీ అక్క ఎందుకుంది? ఇలాంటి ప్రశ్నలు వేసి ఫోటోలాయన అంటే రాధాకృష్ణయ్య, ఆయనే మందిరంలో ఫోటోలమ్మేవాడు అని నిర్ధారణ చేసుకొని రాజ రాజేశ్వరీ గుడి వెనుక ఉండే**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**వాళ్ళ ఇంటికి తీసుకుపోయి మా కుమార్తెతో కలిపాడు. దోవనపోతుంటే సీతారామయ్య ఎక్కడో చూస్తూ స్కూటర్ మీదపోయినా వీడు కనబడడు. వీణ్ణి చూచేలా చేసి సమయానికి వీణ్ణి గురించి అమాయకుడనేది గుర్తుచేసి ఇక వీధుల్లో వీడికి తిప్పట తప్పించారు.**

ఇంటి దగ్గర నా భార్య ఏడుస్తుంటే ఆమెను ఓదారుస్తూ అగ్ని గుండం, అఖండ దీపమూ చూపించి ఆమె ప్రశ్నలకు సమాధానం చెప్పారు. **సర్వవ్యాపకుడైన ఆ కరుణామయునకు సాధ్యము, అసాధ్యము. లేదు. "వాళ్ళుండే దాన్ని బట్టయ్యా మన ముండేది" అన్న వారి మాట గుర్తెరిగి అనుక్షణమూ వారు మనతో ఉన్నారన్న ఎరుకతో అంతా ఆయన దివ్యరూపమనే భావనలో జీవిస్తుంటే వారికి సంతోషం కలుగుతుంది.**

## బస్సు తప్పగొట్టడం

నా కుమార్తె వివాహానికి ఇక రెండు రోజులే ఉన్నాయి. నాతో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలని కాబోయే అల్లుని అన్న వాళ్ళు రెండు మార్లు వచ్చినా నేను ఇంటిలో లేను. ఇప్పుడు నాక్కాబోయే అల్లుడే వస్తున్నాడు. కానీ ఆ విషయం నాకు తెలియదు. ఆయన మోటార్ బైక్ మీద వస్తున్నాడు. నేను గొలగమూడిలో ప్రహరీ బయట టెంకాయలు కొట్టే చోట బస్సు ఎక్కేందుకు పంచిపట్టుకొని నిలుచొని ఉన్నాను. పది గజాల దూరంలో బస్సు నిలబడి ఉంది. కండక్టరు నన్ను రమ్మని పిలుస్తున్నాడు. నేను కళ్ళు తెరిచే ఉన్నాను, కానీ మనలోకంలో లేను. తిరిగి మనలోకంలోకి వచ్చేసరికి బస్సు చాలా దూరం వెళ్ళిపోయింది. పక్కనే ఉన్న బస్సు పోగొట్టుకున్నందుకు నన్ను నేను నిందించుకుంటూ ఇంటికి వెళ్ళి కుర్చీలో

కూర్చోగానే కాబోయే అల్లుడు మోటార్ బైక్ మీద వచ్చి హారన్ కొట్టాడు. అప్పుడు కూడ నేను వారికి దొరకకపోతే పెండ్లి ఆగిపోవడం ఖాయం. ఇది తెలిసే శ్రీ స్వామి వారు నన్ను ఎక్కకుండా ఆపేశారు. మోటార్ బైక్ మీద బస్సుకంటే ముందే నెల్లూరు చేరాను. వివాహం సకాలంలో సలక్షణంగా జరిపించారు శ్రీ స్వామి వారు.

ఈ సన్నివేశంలో శ్రీ స్వామి వారిని ఇలాంటి సన్నివేశం కూర్చమని నేను ప్రార్థించానా? లేనే లేదు. ఆ మహనీయునికి సర్వం తెలుసు గనుక నాకవసరమైంది వారు చేస్తున్నారు. బస్సు తప్పిపోయినప్పుడు బాధగానే ఉంది. కానీ అది కూడా మన మంచికే జరిగింది. ఈ సత్యాన్ని సర్వకాలాలలోను గుర్తుంచుకుంటే ఇక చింతకు తావేలేదు.

## వారం రోజులలో ఉద్యోగం రావటం ("స్మృతి మాత్ర ప్రసన్నాయ నమః" అనే గ్రంధం నుండి)

పి.వి. సుమతిగారు (సార్ వాళ్ళ అమ్మాయి) ఉద్యోగం లేదని శ్రీ స్వామి వారితో "స్వామి ఒక వారం రోజులు చిన్న టీ కప్పు నిండా అన్నం, కూర, పెరుగు అన్నీ కలిపి తింటాను ఉదయం, సాయంత్రం కాఫీ త్రాగుతాను, టిఫిన్ కూడా తినను. వారంలో మీ చరిత్ర పారాయణ పూర్తి చేస్తాను, గొలగమూడిలోని సమాధి మందిరానికి నిత్యం 108 ప్రదక్షిణాలు చేస్తాను. "వారం రోజులలోగా ఉద్యోగం రావాలి" అని చెప్పుకుని చేయగా స్మృతి - మాత్ర ప్రసన్నులయిన శ్రీ స్వామి వారు చివరి రోజుకు ఇంటర్వ్యూ కి టెలిగ్రామ్ ఇప్పించి ఉద్యోగం ఇప్పించారు. అంతకుముందు ఒక సంవత్సరం క్రిందట ఒక డిపార్టుమెంటుకు అప్లై చేసిన దానినుండి 89 రోజులు టెంపరరీగా  ఉద్యోగమిచ్చి జాయిన్ కమ్మని ఆర్డరు వచ్చింది. తర్వాత కొన్ని

రోజులకు పర్మినెంటుగా బ్యాంకులో మంచి ఉద్యోగం వచ్చింది. ఇలా జరగటానికి స్వామి వల్లే వచ్చింది అనేది సార్ ఇలా చెప్పారు. ఇంటర్వ్యూ కి వెళ్ళినప్పుడు ఆ ఆఫీసులో క్లర్కు మీకు మంత్రి గారి రికమండేషన్ ఉంది లేకపోతే టెలిగ్రామ్ ఎందుకు ఇస్తారు అని అన్నాడు. టెలిగ్రామ్ ఇవ్వకపోతే వారం లోపల స్వామే చేశారు అనేది పోతుంది. అలా ఆ క్లర్క్ కు పై నున్న ఆఫీసర్ కి ప్రేరణ పెట్టి టెలిగ్రామ్ ఇప్పించారు. ఈ సన్నివేశాన్ని విశ్లేషించిన సార్ మనస్సులో ఆ మంత్రి (సాక్షాత్తు శ్రీ వెంకయ్య స్వామే) ఎవరైనది అర్థమైనది.

## <u>భక్తుల అనుభవాలు</u>

నా పేరు గొర్తి రవి. నేను 2004 సం||లో చదువుకునే రోజులలో తమ్ముడు సాయిశివతో కలిసి తరుచుగా గొలగమూడికి వెళ్ళడం జరిగేది. అప్పుడు సార్ సాంగత్యము భగవంతుని అనుగ్రహమువలన లభించింది. సార్ ఇచ్చిన అనుభవాలను, వారి బోధలను, తమ మార్గ దర్శకత్వంతో నడిపించిన సంఘటనలను ఇక్కడ గురుబంధువుల తో పంచుకుంటున్నాను.

### (1) <u>సార్ ప్రేమతత్వం</u>:

ఆ రోజులలో శని ఆదివారాలలో గొలగమూడిలో సార్ దగ్గరకు అనేకమందిమి వచ్చేవాళ్ళము. ఉదాహరణకు - బెంగుళూరు నుండి శివ, ప్రసాద్, నగేష్, రామకృష్ణ, ఫణి, నేను, చెన్నై నుండి - మా అన్నయ్య (సాయి), పెద్దమ్మ (లక్ష్మిగారు), శేషు కృష్ణ, హైదరాబాదునుండి - వెంకటేశ్వర్లు, సంపత్, ఇలా అనేకమంది తరచూ గొలగమూడి

వచ్చేవారము. ఇందులో చాలామందిమి, ఎవరి వంటలు వారు చేసుకునేవారము కాబట్టి, మాకందరికీ అక్కడ గిన్నెలు, గ్యాస్ మొ|| కావాలి. మేము అక్కడ సార్ కట్టించిన సాయిమాస్టర్ నిలయంలో కొందరము, సార్ ఇంటిలోని గదిలోకొందరము ఉంటూ ఉండేవాళ్ళము.

మన ఇంటికి ఎప్పుడో సంవత్సరానికి ఒకసారి బంధువులో లేక స్నేహితులో వస్తేనే వారి అవసరాలు చూసుకోవడం మనకు ఎంతో శ్రమగా, కష్టంగా తోస్తుంది! అలాంటిది, ప్రతి వారం, 10-15 మంది అక్కడకు వస్తున్నా, ఏమాత్రం విసుక్కోకుండా, వాళ్ళందరూ అక్కడ సౌకర్యంగా ఉండడానికి, వండుకోవడానికి ఏర్పాట్లు చేసి, సత్సంగాలు చేసి, వారు స్వామి సేవ చేసుకోవడానికి అవకాశాలు  కల్పించి, అందరి సమస్యలు ఓర్పుగా విని వాటిని పరిష్కరించడం సామాన్యమైన విషయం కాదు.

అక్కడికి వెళ్ళిన మనము శ్రీ వెంకయ్యస్వామి వారికి ప్రదక్షిణలు, పారాయణ, సేవ చేసుకుంటే సార్‌కి మనమేదో గొప్ప మేలుచేసినట్లుగా ఎంతో సంతోషించేవారు. అక్కడికి వెళ్ళిన మేమెవరము నిజమైన భక్తులము కాకపోయినా, మన ఎడల శ్రీ సార్ ప్రవర్తన, సాయిబాబా హారతులలో చెప్పబడిన "నీ భక్తుల దాసిని" అన్న వాక్యానికి ఆచరణాత్మక నిర్వచనం. అకారణమైన సార్ ప్రేమ, మన శ్రేయస్సుపట్ల వారికి గల శ్రద్ధ, ఎంతోమదిని వారి సన్నిధికి రప్పించి, ఎంతో మేలు కలిగించేది.

సార్ నన్ను ధర్మమార్గంలో నడిపించిన అనుభవాలను కొన్నింటిని ఇక్కడ పంచుకుంటాను.

**<u>(2) స్వామి ఇచ్చిన ఆదేశాన్ని పాటించకుంటే పుట్టగతులు ఉండవు !</u>**:

నేను బెంగుళూరులో నా M. Tech. పూర్తి అయిన తర్వాత PhD ఎక్కడ చెయ్యమంటారు? అని శ్రీ వెంకయ్యస్వామివారి ఆదేశాన్ని అడుగుతూ స్వామి పటంవద్ద చీటీలు వేసాను. అందులో, (1) ఇండియాలోనే PhDకి ప్రయత్నం చేయమని, (2) ఇతర దేశాలలో PhDకి ప్రయత్నం చెయ్యమని, (3) M. Tech. డిగ్రీతోనే టీచర్ ఉద్యోగానికి ప్రయత్నం చేయమని చీటీలు వేసి, స్వామివారి ఆదేశాన్ని తెలపమని ప్రార్థిస్తే, ఇతర దేశాలలో PhD చెయ్యమని స్వామివారి ఆదేశం వచ్చింది. దానితో ఇతర దేశాలలో PhD చేయడానికి కావలిసిన పరీక్షలు వ్రాసి, అమెరికాలోనూ, ఇంకా మరికొన్నిచోట్ల అప్లై చేసాను. కానీ నా M. Tech. పూర్తయ్యే సమయానికి ఎక్కడా సీటు రాలేదు.


నా M. Tech. గైడు, నేను ఒప్పుకుంటే బెంగుళూరులోనే (IIScలో) నన్ను PhDకి తీసుకుంటానని చెప్పారు. ఇతరదేశాలలో PhD సీటు రాలేదు కాబట్టి, ఇంక బెంగుళూరులోనే జాయిన్ అవుదామా అని అనిపించి, సార్‌ని ఈ విషయమై అడిగాను. అప్పుడు సార్, "మనకు నచ్చినట్లు చేద్దామనుకుంటే, అలాంటప్పుడు మీ ఆదేశం ఏమిటని స్వామిని అడగకూడదు. ఆయనను ప్రార్ధించుకుని, మనకు తోచిన ప్రయత్నాలు చేసుకుంటూ పోవాలి. అలాకాక, మనము ప్రత్యేకంగా, ఆయన ఆదేశం అడిగితే, ఆయన ఆజ్ఞ ప్రకారం తు.చ. తప్పకుండా ప్రయత్నించాలి. ఒకసారి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

స్వామి సందేశం ఇచ్చాక, దాని ప్రకారంకాక, మన ఇష్టం వచ్చినట్లు చేస్తే మనకు పుట్టగతులు ఉండవు!" అని చెప్పి ఆపేసారు.

సార్ చెప్పిన ఆ మాటలకు, నా గుండెలో రాయి పడినట్లైంది. ఇక ఇండియాలో PhD ప్రయత్నాలు ఆపివేసి, టెంపరరీగా ప్రోజెక్ట్ అసిస్టెంట్‌గా జాయిన్ అయ్యి, ఇతర దేశాలలో PhD అవకాశాలకోసం ప్రయత్నాలు కొనసాగిస్తూ ఉన్నాను. కొద్దికాలం తర్వాత, ఊహించని విధంగా, స్విట్జర్లాండ్‌లో EPFL అనే చాలా మంచి యూనివర్సిటీలో PhD సీటు వచ్చి, అక్కడ జాయిన్ అయ్యి, PhD పూర్తి చెయ్యడం జరిగింది. ఇప్పుడు IIT-తిరుపతిలో అసిస్టెంటు ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాను.

ఆ రోజు సార్ అంత గట్టిగా స్వామి ఆదేశం పాటించడం గురించి హెచ్చరించి, ఆ ఆదేశాన్ని పాటించేటట్లు చేయకుంటే, నన్ను గురువు మాటను ఉల్లంఘించి నడుచుకున్న పాపం, బాధ జీవితాంతం వెంటాడేవి. ఇటు లౌకికంగా చూసినా, ఎంతో గొప్ప అవకాశాన్ని కోల్పోయి ఉండేవాడిని. ఈ విధంగా సార్ నన్ను ఇటు లౌకికంగానూ, అటు ధర్మం తప్పి నడుచుకోకుండాను సరి అయిన మార్గంలో నడిపించారు. అలా మనలను నడిపించడం - ధర్మాచరణ సహజసిద్ధమైపోయిన సార్‌లాంటివారికి తప్ప సామాన్యులకు సాధ్యమయ్యే విషయం కానే కాదు.

**(3) సార్ సర్వజ్ఞత్వం:**

సార్‌తో జరిగిన ఎన్నో సన్నివేశాలలో వారి సర్వజ్ఞత్వం ఎంతో సహజంగా తొంగిచూసేది. అది ఎంత సహజంగా ఉండేదంటే, సార్ కాకతాళీయంగా (coincidence) అలా అన్నారేమో అని మనం పొరబడేటట్లు ఉండేది. కొన్ని ఉదాహరణలు:

(i) ఒకసారి సద్గురు కృప అనే పత్రికలు కొన్ని సార్ వద్ద ఉన్నాయి. వాటిని అక్కడ ఉన్న వాళ్ళకి ఇస్తూ, నాకుకూడా ఒకటి ఇవ్వబోతుంటే, నేను నా మనసులో "నాకెందుకు సార్ ఈ పత్రిక! నేను ఎలాగా చదవను" అని అనుకుంటూ, మౌనంగా చెయ్యిమాత్రం పుస్తకం తీసుకోవడానికి ముందుకు చాపాను. సారి గట్టిగా నవ్వుతూ, "నువ్వు ఈ పత్రిక చదవకపోయినా, మీ రూంలో ఉన్న శివ చదువుతాడులే!" అని ఆ పత్రిక నా చేతిలో పెట్టారు.


(ii) ఒకసారి సాయి అన్నయ్య సాయిమాస్టర్ నిలయానికి కొంత దక్షిణ సార్ చేతికి ఇచ్చాడు. అపుడు నా మనసులో, "సార్ ఒకవేళ మరిచిపోతే, ఆ డబ్బులు ఆయనతోనే ఉండిపోతాయి కదా!" అని ఆలోచన కలిగింది. అప్పుడు వెంటనే సార్ అన్నయ్యతో, "నేను మరిచిపోతానేమో! ఆ డబ్బులు నువ్వే తీసుకుని వెళ్ళి హుండీలో వెయ్యి" అని చెప్పారు.


(iii) M. Tech. చదువుకునే రోజులలో, శనివారం ఉదయం గొలగమూడికి వచ్చి, మరలా ఆదివారం రాత్రి బయలుదేరి వెళ్ళేవారం. రాత్రి సుమారు 8:30 గం||లకు గొలగమూడినుండి నెల్లూరుకి ఆఖరి బస్సు ఉండేది. బయలు దేరేముందు సార్ దర్శనం చేసుకుని, వారి వద్ద సెలవు తీసుకుని

వెళ్ళేవారం. ఒక్కొక్కసారి సార్ దర్శనం చేసుకునే సమయానికి ఆలస్యమయ్యి, మనసులో కంగారు పడుతూ వారి వద్దకు వెళ్ళినప్పుడు, "శుభం, ఇంక బస్సు వస్తుంది బయలుదేరండి" అని పంపేవారు. చిత్రంగా మాకు బస్సు అలానే దొరికేది.


## సార్ తో (సాయి ఉత్తరాల ద్వారా)


సాయి కి 2002 లో అనారోగ్యమై - సార్ స్వామిల సాంగత్యం ఉండాలి అనే కోరికతో గొలగమూడి తరచూ వస్తూ, అచ్చటనే PhD మానేసి మరి ఉంటుండగా అనుకోని పరిస్థితుల్లో హైదరాబాదు వైద్యానికి వెళ్ళవలసి వచ్చాక శ్రీ సార్ ఆ సందర్భాలలో సద్గురుని కర్తృత్వాన్ని గుర్తు చెస్తూ వ్రాసిన లెటర్స్ కంటెంట్:







తిరిగి మద్రాసు PhD లో చేర్చబడిన తరువాత సద్గురుని కతృత్వాన్ని, కృపను గుర్తింప చేస్తూ శరణాగతితో జీవించ మార్గదర్శకం చూపే సార్ వాక్యాలు




POST CARD
PHILATELY: KING OF HOBBIES
Collect Postage Stamps
CONTACT
Nearest Philatelic Bureau
50
भारत INDIA
ROCK CUT RATHAS, MAHABALIPURAM
G. R. K. Sai Subrahmanyam
Q. No. 3.14
I. I. T. Campus
Madras avenue
पिन PIN 600036
(इस लाइन के नीचे न तो लिखें और न ही मुद्रित करें Do not write or print below this line)
Chennai



# సార్ లెటర్స్

16-03-1999 న శ్రీమతి లక్ష్మక్క గారికి : శ్రీ దర్గాస్వామి సందేశం (మార్జాల కిషోర న్యాయం) - శ్రీ సార్ వివరణ

గొలగమూడి

16-03-1999

పూజ్య గురుబంధు శ్రీమతి లక్ష్మక్క గారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. మీ సత్సంగం తరఫున శ్రీ దర్గా స్వామి వారితో మీ అందరి అనుభవాలు వ్రాసి పంపించారు. చాలా సంతోషము. శ్రీ



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

దర్గాస్వామి వారిని చూచే భాగ్యము నాకు కలుగలేదు. శ్రీ స్వామి వారి దయ ఎలా ఉంటే అలాగే జరుగుతుంది.

మీతో వారు మాట్లాడిన మాటలన్నీ ఒక ఎత్తైతే "పిల్లి, పిల్లను పట్టుకోవడం" అన్నమాట ఒక ఎత్తు. ఇందులో మనము పిల్లల వంటివారము, ఆ సద్గురుమూర్తి పిల్లిలాంటి వారు. వారు మనలను ఎంతో జాగ్రత్తగా పట్టుకొని గమ్యం చేరుస్తున్నారు. గనుక మనకెలాంటి చింతలేదు. మన కర్తవ్యమొక్కటే - కదలకుండా ఉండటం. ఆ సద్గురుమూర్తి క్షేమంగా మనలను గమ్యం చేర్చేందుకు ఆస్కారమివ్వడమే. ఆచరణకు ముందు మన హృదయంలో అలాంటి మార్పు జరగాలి గదా ? ఆ మార్పు తెచ్చే బాధ్యత శ్రీ గురురాయునిది. మనకు తెలియకుండానే మన హృదయంలో అలాంటి మార్పు తెస్తారు. మనకు జరిగే సన్నివేశాలన్నీ "మన మంచికే సద్గురు మూర్తి జరిపిస్తున్నారు" అన్న ఎరుక ఏమారకుండా, మనకు వ్యతిరేకంగా ఉన్న వాటికి కూడా కృతజ్ఞతా భావంతో ఉండాలట. ఎందుకంటే ఆ సన్నివేశం ప్రస్తుతానికి మనకు వ్యతిరేకంగా మన దృష్టిలో ఉండవచ్చు. కానీ శ్రీ సద్గురు మూర్తికి అది మన మంచికేనని చక్కగా తెలుసు. గనుకనే ఆ సన్నివేశం జరుగనిస్తున్నారు. పిల్లి తన పిల్లను పట్టుకొని కొత్త స్థలానికి చేర్చేటప్పుడు, ఆ పిల్లకు ఎంతో అసౌకర్యంగా బాధగా కూడా ఉంటుంది. కానీ పిల్లిపిల్ల క్షేమాన్నే దృష్టిలో పెట్టుకొని తల్లి అలా చేస్తుంది. గనుక తమకు నేను చెప్పనక్కరలేదు. తన కప్పచెప్పబడ్డ ప్రతి పైసాను భగవంతుని వద్దకు చేర్చే బాధ్యత శ్రీ సాయినాథుని భుజస్కందాలపై ఉంది. ఆచరణను అనుభవం ద్వారా తేవచ్చు. మాటలు చెప్పి మన నడవడి మార్చవచ్చు. మాటలకందని విధంగా దృష్టి తోనే మనలో మార్పు తేవచ్చు. ఏది ఏమైనా ఆ శ్రీ గురురాయుని చేతిలో కీలుబొమ్మల వలె ఆడడం తప్ప మనకు స్వేచ్ఛ లేదని గుర్తించి మనకు నలుమూలల నుంచి వచ్చే సలహాలు శ్రీ గురుమూర్తి మనపై ఎనలేని దయతో పంపినవేనని మన సాధనకు పనికి వచ్చే సూచనలు సలహాలు పాటిస్తుంటే క్షేమంగా గమ్యం చేరుతాము. వివేకం పెంచుతారు. సర్వం చూస్తారు. లౌకిక, ఆధ్యాత్మిక బాధ్యతలు మనకేమీ లేవు. మన బాధ్యతలన్నీ వారివే.

నీ పాదాల చెంత చేరాను. నా పై కరుణించి గమ్యం చేర్చు తండ్రీ అని మాత్రం నమస్కరిస్తూ పఠన, మనన, నిధి ధ్యాసలు చేస్తుంటే సర్వం వారు ఒనగూర్చుతారు.

మనం వారి మాటలు అర్థం చేసుకున్నా, చేసుకోకపోయినా ఆ విశ్వరూపుడు మనలో ప్రేరణ పెట్టి మనలో అవసరమైన మార్పు తెచ్చి తీరుతారు. మన రైలు track పైన ఉంటే గమ్యం చేరడం తథ్యం. మన బోగీలు పట్టాలు తప్పితే మరుక్షణమే accident, గమ్యం చేరలేము.

శ్రీ గురుమూర్తి మనకు తగు ఆచరణ, మార్పు తీసుకు రావాలని ఆశిస్తూ

నమస్కారములతో

సుబ్బరామయ్య

మర్కటకిశోర న్యాయం కాకుండడమే మన అదృష్టం. మర్కట కిశోర న్యాయంలో కోతిపిల్ల తల్లిని పట్టుకోవాలి గదా. గనుక పిల్ల కోతికి బాధ్యత ఉంది, మీకలాంటి బాధ్యతలేదు చాలా సంతోషం.

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

## 25-10-2005 న సాయికి: సర్వం స్వామి వారే సమకూరుస్తారు.

Golagamudi, 25-10-2005

Dear Sai!

నీవు జాబు వ్రాయలేదని అనుకుంటావని వ్రాస్తున్నాను. బొత్తిగా టైం లేదు. ఈ వర్షాలు వద్దంటే కురుస్తున్నాయి. ముళ్ళు గుచ్చుకొని కాళ్లకు కట్టు. సాయిమాష్టర్ నిలయములో డ్యూటీ. What do you mean by negligence of duty? అన్న శ్రీస్వామి వారి ఆజ్ఞ మనకు కూడా వర్తిస్తుంది. **వారు ఆదేశించిన దివ్యమార్గాన్ని ఆచరించి వారికి ఆనందం కలిగిస్తే సృష్టికర్తకు ఆనందం కలిగించిన వారమవుతామని నేను**

**నమ్ముతున్నాను.** కనుక మందిరంలో పూజ పోతే ఏ బాధా లేదు. సంతోషంగా ఉండడమే మన ప్రయత్నం. **సర్వం వారే సమకూరుస్తారు**.

నీవు కూడా అలానే టెన్షన్ లేకుండా వారు నడిపినట్లు పోతుండు. నాలుక మీద కన్నేసి ఉండు**. ఇంద్రియ నిగ్రహం లేనిదే స్వామికృప పొందలేము**.

శ్రీస్వామివారి ఆశీస్సులతో
పెసలసుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## 21-07-2005 న సాయి కి: స్వామి కరుణవల్ల - మన ప్రార్థన లేకుండానే సర్వం జరిగిపోతుంది (part 1)

గొలగమూడి,
21-7-2005

Dear Sai !

శ్రీస్వామివారు ఎంతటి కరుణామయులో ఈ మాయ గప్పిన మనసు ఊహించలేదు. శ్రీసాయిమాస్టర్ నిలయం ఉండే తావులో ఇల్లుకట్టాలని శంకుస్థాపన గుంట త్రవ్వుతుంటే ఆరు అడుగులు త్రవ్వినా అంతా loose soil లే. నీరు విపరీతంగా ఊరుతుంటే మానేశాను.

అంకణం 500 రూపాయలకు కొని, వెయ్యి రూపాయలకైతే ఇస్తానన్న విజయభాస్కర్ అంకణము 500 రూపాయలకు ఇస్తానని లెటర్ వ్రాస్తే అది ఖచ్చితంగా శంకుస్థాపన ముహూర్తం టైములోనే చేరడం శ్రీస్వామివారి దివ్యలీలే. ఆ స్థలం కొని ఇప్పుడు కాపురం ఉంటున్న ఇల్లు ఉండే చోట రెండు అంకణముల రూము వేయించాలని వాస్తు అతనిని పిలిస్తే, అతను వచ్చి ఇంటికి మొత్తం ప్లాను ఇస్తాను. నీ శక్తి ఉన్నంత వరకు కట్టుకో అని ప్లాను గీసి ఇచ్చాడు. మా మామ వచ్చి మొత్తం ప్లాను ప్రకారం పునాదులు కట్టు. మిగిలిన రెండు అంకణములు రూము వేసుకోడానికి డబ్బు చాలకుంటే వడ్డీ లేకుండా నేనే ఇస్తానని బలవంతం చేశాడు. సరేనని ప్లాను ప్రకారం సున్నం పోసి పునాది తవ్వాలని ప్రయత్నిస్తే ప్లానంతా ఒకే బండ. మూడు అంగుళములు కూడా తెగలేదు. ఆ మార్గాన వెళ్లే బేలుదారు వచ్చి

ఈ బండను పగలగొట్ట వద్దు, Plinth beam వేసి ఇల్లు కట్టు నాది జవాబు అని ప్రోత్సహించాడు. మామూలుగా బిల్డింగ్ అంతా ఒక లక్షరూపాయలు అయితే అందులో ఫౌండేషన్ కట్టే ఖర్చు రూ 25,000 ఉంటుంది. ఇప్పుడు నాకు రూ 25,000 మిగిల్చారు. బేలుదారికి కూలి ఇచ్చే పని లేకుండా పరంధామయ్య చేత చీటీలు పెట్టించి సుబ్బరామయ్యగారికి పనిచేయమని చెప్పారు. అతను కట్టుబెట్టి అన్నం తిన్నాడే కానీ ఒక్కపైసా తీసుకోలేదు. కనుక కనీసం ఐదు వేల నుండి 10000 మిగిలాయి. విజయభాస్కర్ ను ప్రేరేపించి లెటర్ వ్రాయించడం, మా మామచేత ఇంటి ప్లానంతా పునాదులు కట్టమని, డబ్బు నేను ఇస్తానని చెప్పించి, పునాదులు కట్టాలని ప్రయత్నిస్తే బండ వల్ల పునాదులు కట్టే పనిలేకుండా చేశారు. పరంధామయ్యను బేలుదారుగా తీసుకువచ్చి ఆ ఖర్చు తప్పించాడు. U.T.I లో మెచ్యూర్ అయి డబ్బు రావడంతో బిల్డింగ్ అంతా ప్రహరీలు సహా, బావితో సహా తయారు చేయించిన మహనీయుడు. **మనకు ఆయా సమయాలలో మనసు కష్టంగానే ఉంటుంది. కానీ అది మన మంచికే.** లక్ష్మక్కకు నమస్కారములు.

పెసల సుబ్బరామయ్య

## 22-07-2005 న సాయి కి: స్వామి కరుణవల్ల - మన ప్రార్థన లేకుండానే సర్వం జరిగిపోతుంది (part 2)

గొలగమూడి,


22-7-2005

Dear Sai!


నిన్నటి లెటర్లో శ్రీ స్వామివారు నా ఇల్లు కట్టించిన విషయం వ్రాశాను. **అప్పుడు నేను యమతిండి తింటూ ఇద్దరు మనుషుల పని చేస్తున్నాను. కామాంధుడినై కన్ను కానని రోజులవి. ఒక్క సారైనా నా ఇల్లు కట్టే పనిలో సహాయము చేయమని నేను స్వామిని ప్రార్థించి ఎరగను. అంతా చేయ వలసింది మనమే గదా! వారేమి చేస్తారనే అహంకారము తలకెక్కిన రోజులు అవి. ఎసరు పెట్టి మనం మంట చేస్తే వంట అవుతుందనే వెధవ వేదాంతం**. బియ్యపుగింజ తయారుచేయటం మనకు చేత కాదనే


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

విషయమే స్ఫురించని కామాంధపు రోజులవి. శ్రీ సాయిమాస్టర్ నిలయం ఉండేచోట శంకుస్థాపన గుంట కొంత త్రవ్వి పూడిపించారు. నా ప్రార్ధన లేకనే వాస్తు ప్లాన్ గీసి ఇచ్చారు. నా ప్రార్ధన లేకనే మా మామ పునాదులకు డబ్బు ఇస్తాను అని బలవంతం చేసాడు. నా ప్రార్ధన లేకనే పరంధామయ్య బేలుదారిగా వచ్చాడు. నా ప్రార్ధన లేకనే బిల్డింగ్ అంతా ఒకే ఒక బండ పడి పునాదులు కట్టే పని ఖర్చు లేకుండా పోయింది. **మన ప్రార్ధన లేకుండానే సర్వం జరిగిపోతుంది. అది ఆ సద్గురుమూర్తి కృప. ఇంత జరిగినా ఇలాంటివి ఒకటి రెండు కాదు వందల అనుభవాలు జరిగినా ఈ మలిన మనసు నేటికైనా కుదురుగా ఉండమన్న చోట ఉంటుందా. అటు భవిష్యత్తునో లేక గతాన్నో యోచిస్తోంది. ఏమో దీన్ని ఆ సద్గురుమూర్తి ఎప్పుడు హతమార్చి కూర్చోబెడతాడో తెలియదు. తప్పక కూర్చో పెడతాడు. ఈలోగా ఇంద్రియలోలత్వం, ఆశ, సోమరితనం, జిహ్వా చాపల్యం, పరదూషణ, స్త్రీలోలత్వం అను నాలోని దొంగలను కనిపెట్టి తరిమే ప్రయత్నం చేయాలి. సిన్సియర్ ప్రయత్నం చేయాలి. శ్రద్ధ కాదు కేవలశ్రద్ధ అవసరమంటారు శ్రీ మాస్టారు గారు. శక్తినంతా వినియోగించి కృషి చేయమంటారు సాయి. లేకుంటే మానవ జన్మ పిడకలు ఏరుకునేందుకేనంటారు. అలాంటి దౌర్భాగ్యస్థితి కాకుండా వారిచ్చిన పని చేసే ప్రయత్నం సిన్సియర్ గా చేసి తరిద్దాం.** అక్క గారికి నమస్కారములు.

శ్రీ స్వామివారి కృప సదా మీకు ఉండాలని ప్రార్ధన.

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

14-08-2001 న సాయి కి : గురు సేవ గా జీవితాన్ని సాగిపోయే మార్గం

గొలగమూడి

14-08-2001

చిరంజీవి సాయికి శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా వుండాలని ప్రార్ధిస్తూ P.S.R. వ్రాయడం. నీ లెటరు చేరింది. మనలో ఏ భావాలు వచ్చినా కార్యరూపం ధరించేది శ్రీ సాయి తీర్మానమే. గనుక నీ హృదయ పూర్వకమైన సేవా భావాన్ని, అది కూడా శ్రీ సాయి సేవ గా చేసే భాగ్యాన్ని కల్గించమని ప్రార్ధించు సరిపోతుంది.

నీవు వివరించిన వివరాలన్నీ నాకేదీ తెలియదు. **సర్వం చేయించేది, మనలను నడిపించేది ఆ సద్గురుమూర్తే. నీ ఇష్టమే నెరవేరునట్లు చేయి ప్రభూ అని హృదయపూర్వకంగా నమస్కరించుకో చాలు.** మానసికమైన strain లేకుండా జీవితాన్ని happy గా సాగి పోయేటట్లు నడుచుకో. మేమంతా క్షేమము. నీవు క్షేమమని తలుస్తాను.

శ్రీ స్వామి వారి కృప సదా నీకుండాలని ప్రార్ధిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

13-10-1997 న D. నాగేశ్వరరావుగారికి : మాష్టర్ - సార్ ల సంభాషణ

(భగవంతుడు కోరేది: కాలము - మనస్సు )

గొలగమూడి

13-10-1997

పూజ్యశ్రీ D.నాగేశ్వరరావుగారికి పె. సుబ్బరామయ్య నమస్కారములు. మీరు పంపిన క్యాసెట్టు ఒకవైపు కాస్త ఖాళీ ఉంది. దానిలో record చేస్తే మొదట ఖాళీగా ఉంది. చివర కొద్దిగా record అయింది. ఇక record చేయలేక పోయాను. పూజ్యపాదులు మాష్టారుగారు చెప్పిన కొన్ని అమృత వాక్కులు కాగితం మీద పంపుతున్నాను. మీరక్కడ record చేసుకోవచ్చు.

మాష్టారు: భగవంతుడు మన నుండి కోరేదేమిటి ? అన్నారు.

నేను: కర్పూర హారతులు నైవేద్యం అని చెప్పాను.

మాష్టారు: కాదు. వారు మన నుండి కోరేది. మన కాలం-మన మనస్సు, నిత్యం తప్పని సరిగా ఒకే నియమిత కాలంలో భగవంతుని (సాయిని) ప్రార్ధించడం వలన, క్రమంగా మనస్సును కూడా వారే గ్రహిస్తారు. భగవంతుడు మనకు 24 గంటల కాలం ఇచ్చాడు. 8 గంటలు నిద్రకు పోయినా 16 గంటలు ఉన్నాయి. అందులో 1/2 గంట కాలం వారి ప్రార్ధనకు నిత్యం ఒకే టైంలో చేయలేకుంటే వారినుండి మనం ఏదైనా పొందే హక్కు గానీ, అడిగే ఛాన్సు గాని మనకెక్కడుంటుంది. ఆయన పరమ కారుణ్యమూర్తి గనుక కోరికలు తీరుస్తుంటారు. ఎప్పటికీ మనం మార్గానికి రాకుంటే మన ఖర్మకు మనలను వదిలేస్తారు అని చెప్పారు.

**అలా నిర్ణీత కాలంలో మనం వారిని స్మరిస్తుంటే మనస్సును గూడా వారే గ్రహిస్తారు. సర్వం సమకూరుస్తారు అని సెలవిచ్చారు.** ఇలాంటి ఎన్నో దివ్యబోధలు చేశారు. వాటిని గ్రంథస్థం చేయాలని వ్రాత ప్రతి తయారు చేసి అమ్మగారికి ఒంగోలు పంపాను. వారు ప్రింట్ చేయిస్తానన్నారు. ఇక మాష్టారు గారి దయ.


వీలు చూచుకొని మరికొన్ని విషయాలు వ్రాస్తాను. ఇందు వెంట జెరాక్సు కాగితం పంపుచున్నాను. లక్ష్మక్కగారికి, నాగమణి గారికి సత్ సంగీయులందరికీ నమస్కారములు,శ్రీ స్వామివారి ఆశీస్సులు తెలుపమని

నమస్కారములతో
పె. సుబ్బరామయ్య


--------- సద్గురు దేవా శరణం శరణం ---------


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

# నిత్య సత్యులు శ్రీ సార్ తో అనుభవము

రామకృష్ణ బట్టు గారి అనుభవం

నేను, మా అత్త గారిని తీసుకొని మంగళగిరి వెళుతున్నాను. మంగళగిరికి డైరెక్ట్ ట్రైన్ సదుపాయం లేదు కనుక తెనాలిలో ట్రైన్ దిగి మంగళగిరికి ఏ బస్ లో వెళ్లాలి అని ఆలోచిస్తున్నాను. డైరెక్ట్ గా మంగళగిరి బస్సు ఎక్కి వెళ్లడం ఒక ఆప్షన్ లేక విజయవాడ బస్సు ఎక్కి హై వే లో దిగి ఆటో కి వెళ్లడం ఇంకొక ఆప్షన్. రెండింటిలోనూ కొంచెం ఇబ్బంది ఉంది ఎలా వెళ్లాలా? అని తీవ్రంగా ఆలోచిస్తున్నాను. ఇంతలో మాస్టారి బోధామృతం లోని సుబ్బరామయ్య సార్ మాటలు గుర్తొచ్చి మన ఆలోచనలు అనవసరం ఆయనే మార్గం చూపిస్తారు అనుకుంటూ రోడ్డు మీదకు రాగానే ఒక కార్ అతను వచ్చి బస్ ఛార్జికి మమ్మల్ని ఎక్కించుకొని సాధారణంగా యూటర్న్ తీసుకుని మంగలగిరికి వెళ్లే దగ్గర కాకుండా మా ఇంటి దగ్గరకు వచ్చి యూ టర్న్ తీసుకుంటూ మమ్మల్ని అక్కడ దించాడు.

ఆ మహనీయుడు సన్నివేశాలు నడిపించే తీరు అద్భుతం అనిపిస్తుంది. ఎప్పుడైతే ఆయన చెప్పిన దానిని ఆచరించడానికి మనం రెడీ అవుతామో! మన బాధలు, బాధ్యతలు అన్ని ఆయనవే అన్నట్టు అనుభవాలు ప్రసాదిస్తున్నారు.

ఓం నారాయణ ఆదినారాయణ

**18.10.2021న శ్రీ సార్ స్వప్న దర్శనం - మదన్ కుమార్ R ఇలా చెబుతున్నారు :**

నిన్న అనగా ఆదివారం 17. 10. 2021 సత్సంగం చాలా అద్భుతంగా జరిగింది. చాలా చక్కటి విషయాలు డిస్కషన్ చేయడం జరిగింది మరుసటి రోజు అనగా సోమవారం నాన్నగారిని హాస్పిటల్కి తీసుకెళ్లాలని తొందరగా పడుకుందామని పదిన్నర గంటలకు బెడ్ రూం లోకి వెళ్లాను కానీ ఏవేవో

ఆలోచనలు వస్తున్నాయి, నిద్ర సరిగా రావడం లేదు మరలా 11:30 కి లేచి శ్రీ భరద్వాజ మాస్టర్ 13 వ భక్తజన సమ్మేళనం సావనీర్ చదువుతూ ఉన్నాను. నా భార్య నిద్ర లేచి ఇక పడుకో ఉదయాన్నే ప్రయాణం ఉంది కదా అంది. రాత్రి 12:15 కి నిద్రపోతూ ఈ వారం శ్రీ సార్ దివ్య బోధ "శ్రమతో ఆలోచనలు నిలబడడం కూడా ఆయన సేవ" అని మననం చేసుకుంటూ ప్రసాద్ సార్ చెప్పినట్టు రెండు నిమిషాలు అయినా నా ఆలోచనలు ఆపుదాం! అని పడుకున్నాను. నాకు తెలియకుండానే నిద్ర లోకి జారుకున్నాను.

శ్రీ సార్ స్వప్న దర్శనం

శ్రీ సార్ ఎంతో ఉషారుగా ఎనర్జిటిక్ గా పనులు చేసుకుంటున్నారు. నేను సార్ దగ్గరికి వెళ్లి నమస్కారం చేసుకొని ఇలా చెబుతున్నాను.

మదన్ : సార్ మీ దగ్గరకు వచ్చింది కష్టాలు తొలగించుకోవడానికి కాదు!
(అయ్యో ఏమిటి ఇలా అన్నాను అని మనసులో అనుకొని) సార్ నా ఉద్దేశ్యం కష్టాలు తొలగించుకోవడానికి మాత్రమే కాదు మీరు నన్ను ఉద్ధరించాలి సార్ అని చెప్పాను.

ఇంట్లో నుంచి బయటకి వచ్చిన సార్ దేనికోసమో వెతుకుతూ నా ప్రశ్నకి చక్కటి ఉదహరణతో సమాధానం చెప్పాలని నీకు ఆ సత్సంగ సభ్యురాలు (పేరు గుర్తు లేదు) గురించి తెలుసా? అని అడిగారు. సార్ నాకు తెలియదు అని చెప్పాను. అంతలో శ్రీ సార్ ఆయనకే గుర్తొచ్చినట్టు, ఓహ్! నువ్వు ఆ అన్నదమ్ముల బ్యాచ్ కదా, ఎలా ఉన్నారు ఆ అన్నదమ్ములు అని అడిగారు. బాగున్నారు సార్ అని చెప్పాను (సార్ కి తెలియనట్టు, నాకు తెలిసినట్టు) ఆ తర్వాత శ్రీ సార్ : 4 శ్వేత విత్తనాలు వేసి వదిలాను అని అంటూ ఇంటి లోపలికి వెళ్లారు.

నేను కూడా సార్ ని వెంబడిస్తూనే ఉన్నాను. సార్ నా సంగతి ఏంటి? అని అడిగాను. దానికి శ్రీ సార్ వెలిగిపోతున్న ముఖంతో తల పైకెత్తి నా వైపు

చూసి నన్ను ఆటపట్టిస్తున్నట్టు "నీదంతా మోడీ స్టైల్ కదయ్యా" అన్నారు అంతలో నేను అయ్యో సార్ నా గడ్డం, డ్రెస్ చూసి అలా అంటున్నారేమో అని ఉలిక్కిపడి నిద్ర లేచాను. సమయం చూస్తే ఉదయం ఐదున్నర గంటలు. మనస్సు ఎంతో తేలికగా, ఉత్సాహంగా ఉంది.

నాలుగు శ్వేత విత్తనాలు వదలడం అంటే నలువైపులా స్వచ్ఛమైన మనసున్న మనుషులను తయారు చేసి వదిలాను అన్నారేమో అనిపించింది.

శ్రీ సార్ స్వప్న దర్శనం సుమారు 17 నెలల తర్వాత అంటే మే 2020 తర్వాత ఇవ్వడానికి గల కారణాలు

1. సత్సంగం శ్రద్ధగా విని ఇంపార్టెంట్ పాయింట్స్ నోట్ చేసుకుని, summarize చేశాను. ఇంతకుముందు ఎప్పుడూ అలా చేయలేదు అంటే కొంచెం శ్రమ యాడ్ అయిందన్నమాట దాన్ని Sri సార్ ఆశీర్వదించారు అనిపించింది.
2. రాత్రి నిద్ర రానప్పుడు యూట్యూబ్ ఓపెన్ చేసి అవసరం ఉన్నా లేకపోయినా కొన్ని వీడియోస్ చూసే అలవాటు వద్దనుకొని శ్రీ మాస్టారు భక్తుల అనుభవాలను చదవడం ద్వారా మనసు చికాకుగా ఉండి మానసికంగా శక్తి లేనప్పుడు కూడా తక్కిన విషయాలు కాకుండా మహాత్ముల చరిత్ర పారాయణ చేస్తే నాకు సంతోషము అని ఇంకొకసారి చెప్పారనిపించింది
3. పనిగట్టుకుని ఆలోచనలు ఆపాలి అనే సత్సంగ మాటను రెండు నిమిషాలైనా ఆచరించాలి అని సంకల్పం చెప్పుకోవడం కూడా (అంటే మన రెడీనెస్ ని) శ్రీ సార్ ఆశీర్వదించారు అనిపిస్తుంది.

పై పనులు అన్నింటిలోనూ కొంచెం శ్రమ ఉంది అంటే మనం చేసే నిత్య కార్యక్రమాలలో కూడా కొంచెం శ్రమ ని add చేసి చేస్తే ఆయన గొప్పగా తృప్తి పడతారని బోధించారనిపిస్తుంది.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

# మహాత్ముల వాక్యాలు

1. **మానసిక బాధకు కారణం శ్రీ స్వామివారిచ్చిన భాగ్యం గుర్తించక పోవడమే.**

2. చదివేటప్పుడు top గా చదవడమే మన భావన. ఫలితాలను గూర్చి ఆశించకుండా ఉండాలి. పరీక్షలలో ఎక్కువ మార్కులు వస్తే, వాడే మంచి మేధావి కాలేడు. తక్కువ వస్తే పనికి రాని వాడు కాదు. కష్టించి పని చేసే సామర్ధ్యముంటేనే సాయి మెచ్చుకుంటారు. గనుక చదువులో లోసుగు లేకుండా మాస్టర్ చేస్తూ ఉండు. Future లో అయ్యో ఇది తెలుసుకోకుండానే పాసయి పోయామే అని చింతించకుండా ఉండేట్లు చదవాలి. ప్రస్తుత పరీక్షలతో పాటు ఏ ఏ విషయాలు తెలుసుకుంటే future లో ఉపయోగపడతాయో అవి కూడా master చేయాలి. అన్నీ ఆ సాయినాధుడే చేయిస్తాడు. **రోజు minimum 10 లేక 15 నిమిషాలు పూజ ఏ మారకుండా చేస్తూ ఇదంతా నీ సేవే బాబా. నీ సేవ నేను క్షుణ్ణంగా నీవు మెచ్చుకొనేటట్లు చేసేటట్లు చేయి అని ప్రార్ధిస్తుండు. సర్వం వారే చూస్తుంటారు. ఇంతకు ముందు వ్రాసినట్లు కాక దృష్టి, బక ధ్యానం, మితాహారం, జీర్ణ వస్త్రం పాటిస్తుండు. సర్వం సాయి సమకూరుస్తారు.**

3. **మనం చేయడమంటూ ఏమీ లేదు. మొదట కాస్త మనసు యొక్క తీవ్ర వేగాన్ని నిగ్రహిస్తే, ఆ తర్వాత అంతా సాయియే సమకూరుస్తారు. సంఖ్యా పరమయిన పారాయణలు కాకుండా పరాయణత చెంది చేసే పారాయణ, ప్రతి నిమిషం నామస్మరణ, పారాయణ చేశాక తర్కించుకొని ఈ లీల ఎందుకు చేశారు అని నోట్సు వ్రాసుకోవడం చేస్తుంటే సర్వం సమకూరుతుంది.**

4. **శ్రీ గురుని పాదాలు తంతుకునిలాగా పట్టుకుంటే శ్రీ గురుడే సర్వం సమకూర్చగలరు. విశ్వాసంతో పారాయణ, మననము, నిధి, ధ్యాసనము చేస్తుండండి. సకాలంలో సర్వమూ సమకూరగలదు. శ్రీసాయి, శ్రీ స్వామి లాంటి మహనీయుల చరిత్రలు పారాయణ, చర్చ, ఆత్మలో గానీ ఇతరుల తో గానీ చేస్తుంటే సర్వమూ సమకూడగలవు.**

**పెసల సుబ్బరామయ్య**

**---------- సద్గురు దేవా శరణం శరణం ----------**